# పత్తికొండపై టి.డి.పి జెండా ఎగురవేస్తాం : మాజీ డిప్యూటి సి.యమ్ కె.యి క్రిష్ణమూర్తి

క్రిష్ణగిరి, అక్టోబర్2, ప్రభాతవార్త : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పత్తికొండ నియోజక వర్గంలో టి.డి.పి జెండా ఎగురవేస్తామని మాజీ డిప్యూటి సి.యమ్ కె.యి క్రిష్ణమూర్తి అన్నారు. మండల పరిదిలోని కోయిలకొండ గ్రామంలో కె.యి క్రిష్ణమూర్తి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పత్తికొండ నియోజకవర్గపు ఇన్‌ఛార్జ్ కె.యి శ్యాంబాబు, డోన్ నియోజక వర్గపు ఇన్‌ఛార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి క్రిష్ణగిరి మ ండల మాజీ జెడ్.పి.టి.సి కె.యి జయన్న కె.యి క్రిష్ణమూర్తి దంపతులకు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా నాయకులు కార్యకర్తలు పెద్దాయన కె.యిక్రిష్ణమూర్తికి, ఆయన సతీమణి పద్మావతమ్మకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పత్తికొండ నియోజకవర్గం నుంచి శ్యాంబాబును అత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరారు. కంభాలపాడుతో పాటు కో యిలకొండ గ్రామం సొంత గ్రామం అన్నారు. ఈ గ్రామప్రజలు మాపైన చూపిన అభిమానంనకు ఎల్లవేళలా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ గ్రామంనకు కూడ ఎన్నో అబివృద్ధి పనులు చేశామన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఒక్కచాన్స్ అని చెప్పి అన్ని రంగాలను నాశనం చేశాడన్నారు. అతనిని నమ్మి ఓటువేసి మోసపోయామని ప్రజలు విసుగుచెందారన్నారు. రాబోవు



ఎన్నికల్లో టి.డి.పి పార్టి చంద్రబాబు నాయకత్వంలో అదికారంలోకి వస్తుందన్నారు. టి.డి.పి నాయకులు ఎవరు అధైర్యపడవద్ద న్నారు. మిమ్మలను మేము ఎల్లవేళలా కాపాడుకుంటామన్నారు. కేసులకు ఎవరు బెదర వద్దన్నారు. రాబోవు ఎన్నికల్లో టి.డి.పి..

2లో

కర్నూలు | నంద్యాల
వార్త
3 అక్టోబరు, 2022 సోమవారం పేజీలు 4

## గాంధీ సిద్ధాంతాలు అనుసరణీయ..

- మాజీ రాజ్యసభ సబ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, అక్టోబర్, 02 ప్రభాతవార్త : జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలు చూపించిన మార్గాలు అనుసరించి తగ్గవని మాజీ రాజ్యసభ సబ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. శాంతి ద్వారా స్వాతంత్రాన్ని సాధించి శాంతి యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి గాంధీ మాత్రమేనని టీజీ అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ గాంధీజీ సిద్ధాంతాలను అనుసరిస్తూ, ఆచరించినప్పుడే గాంధీజీకి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని టీజీ వెంకటేష్ అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామస్వామి, కపిలేశ్వరయ్య, నరసింహ వర్మ, నగురూరు రాఘవేంద్ర, కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టు.. సంబరం ఓ సమరమే..!

ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండలం దేవరగట్టు బన్ని ఉత్సవాలకు ఓ ప్రత్యేకత ఉంది. దేశంలో ఎక్కడ లేనివిధంగా ప్రతిఏటా దేవరగట్టు ఉత్సవాలు దసరా(విజయదశమి)రోజున అత్యంత వైభవంగా జరుపుకుంటారు. పూర్వం పురాణకథ ఆధారంగా అప్పటి నుండి ఇప్పటిదాక ఆనవాయితీగా దేవరగట్టు ఉత్సవాలను పండుగలా నిర్వహిస్తారు. ఈ వేడుకలను తిలకించడానికి ప్రతిఏట లక్షమందికి పైగా భక్తులు ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుండి తరలివస్తారు. బన్ని ఉత్సవం రోజు అర్ధరాత్రి దేవరగట్టు కొండపై నుండి మాలమల్లేశ్వరస్వామి ఉత్సవ కార్యక్రమం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఉత్సవం ఉరస్కరించుకొని చుట్టూముట్టు గ్రామాల ప్రజలు రింగుల కర్రలతో దివిటీలు చేతబట్టి కొండపైకి కాగడాలతో ప్రజలు తండోపతండాలు కదిలివస్తున్న తీరు అశేష ప్రేక్షక జనాలను మంత్రముగ్దులను చేస్తుంది.

• వివరాలు 2లో





• మాళవిమల్లేశ్వరస్వామిల వేడుక ఓ చరిత్ర...

కర్నూలు, ప్రభాతవార్త బ్యూరో :

## రుద్రుని శక్తి రూపమే 'దుర్గ'..!

- మహాశక్తి స్వరూపిణ ఆదిపరాశక్తి.. దుర్గాదేవి..
- శక్తి పీఠాలలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు..
- నేడు దుర్గాష్టమి..



"సర్వ మాంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధకే.. శరణ్యే త్ర్యయంకే దేవి నారాయణి నమోస్తుతే"..

కోసిగి, అక్టోబరు 2, ప్రభాతవార్త ఈ శక్తి కనుక లేకుంటే శివుడైనా ఏమి చేయలేదని శివుని యొక్క శక్తి రూపమే 'దుర్గ' అని ఆదిశంకర్యాచార్యులు వారి అమృత వాక్కులో పేర్కొన్నారు.. ఆశ్వయుజ శుద్ద పాడ్యమి నుండి దేవి నవరాత్రులు జరుపుకుంటారు.. కాగా ఎనిమిదవ రోజు అంటే ఆశ్వయుజ అష్టమి దుర్గాష్టమి లేదా మహాష్టమి పర్వదినం.. వినాయక చవితి మాదిరి గానే దుర్గాష్టమి నాడు విద్యార్థులు తమ పుస్తకాలను పూజల్లో ఉంచి ప్రార్థిస్తారు.. వృత్తి ఉద్యోగాల్లో స్థిం పడిన వారు అస్త్ర పూజ చేస్తారు.. తమ వృత్తికి సంబందించిన సామాగ్రిని, ముఖ్యమూల పరికరాలను అమ్మ వారి ఎదుట ఉంచి పూజలు చేస్తారు..కొన్ని ప్రాంతాల వారు కాళీమాత నుదుటి నుండి దుర్గాదేవి ఉద్భవించిదని నమ్ముతారు.. కనకదుర్గమ్మకు కాళీమాతగా, చండీదేవిగా, రక్తబీజగా పూజిస్తారు.. మహాష్టమి నాడు 64 యోగినులను, దుర్గాదేవి రూపాలైన అష్ట నాయికలను అర్చిస్తారు.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో 'బ్రాహ్మణి, మహేశ్వరి, కామేశ్వరి, వైష్ణవి, వరాహి, నార్సింగి, ఇంద్రాణి, చాముండి' అనే ఎనిమిది శక్తి రూపాలను కొలుస్తారు..

• వివరాలు 2లో

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళి..

: గాంధీజీ స్ఫూర్తితో యువత ఎదగాలి - జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు.

కర్నూలు, అక్టోబర్, 02 ప్రభాతవార్త : జాతిపిత మహాత్మా గాంధీకి పూలమాలవేసి జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు ఘన నివాళి అర్పించారు . ఆదివారం జాతిపిత మహాత్మాగాంధీ 153 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ నివాళులు అర్పించిన సందర్భంగా మాట్లాడుతూ మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానుభావుల్లో అగ్రగణ్యుడని కొనియాడారు. అందుకే మహాత్ముడని, జాతిపిత అని గౌరవవించుకుంటున్నామన్నారు.. సత్యము, అహింసలనే సిద్ధాంతాలను నమ్మి సత్యాగ్రహం ద్వారా ఆంగ్లేయుల నుండి భారతదేశానికి స్వాతంత్రం అందించారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆయన మార్గదర్శకాలలో భావితరాలు నడవాలని అన్నారు. మురికి వాడలు శుభ్రం చేసి అన్ని మతాలు, కులాలూ ఒకటే అని చాటారన్నారు. ఇలాంటి మహనీయులను మనం స్మరించుకుని, వారి ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ రామలింగేశ్వర్, 17వ వార్డు కార్పొరేటర్ పద్మలత, మున్సిపల్ ఇంజనీర్ శేషసాయి, రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వై.రామేశ్వర్ రెడ్డి, మాంటిస్సోరి స్కూల్ ఎండి కె.రాజశేఖర్ , వి.సుమంత్ చౌదరి, సెక్రెటరీ పి.ఈశ్వరయ్య, ఉపాధ్యక్షురాలు షేక్ పర్వీన్ జబీనా,



కర్నూలు నగరపాలక సంస్థ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అహింసా అనే అయుదంతో .. తెల్లదొరలను తరిమికొట్టిన గాంధీ

నంద్యాల క్రైం, అక్టోబర్ 2, ప్రభాతవార్తః స్వాతంత్ర్య సమరం కోసం ఎన్నో త్యాగాలు చేసిన వీరుల్లో జాతిపిత మహాత్మగాంధీ ఒకరని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 153వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజి తెల్లదొరలను శాంతి, అహింసా అనే అయుదంతో తరిమికొట్టెందుకు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. సత్యాగ్రహంలో పాల్గొని దేశమంతా పర్యటిస్తు 1919 ఏ ప్రిల్‌లో విజయవాడలో ఉపన్యాసించారు. ఆ ఉపన్యాయసం తెలుగు వారిలో గొప్ప చైతన్యం తెచ్చిందన్నారు. ఉప్పుపై విధించిన పన్నును వ్యతిరేకిస్తు 1930 మార్చిలో ఉప్పుసత్యాగ్రహాన్ని ప్రారంభించారు. బ్రిటీష్‌వారు భారతదేశాన్ని వదలిపోవాలని డిమాండ్ చేసి 1942లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని



ప్రారంభించారు. సమాజంలో శాంతిని ఎల్లప్పుడు కోరుకునే పోలీస్‌శాఖ గాంధీజీ చూపిన అహింసశాంతిమార్గంలోనే పయనించి ప్రజల్లో మార్పును తీసుకురావాలన్నారు. గాంధీజిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడిచి నీతి నిజాయితీ, గౌరవం, భక్తి,ప్రవర్తనలతో కలిగి శాంతిభద్రతలకు భంగం కలుగకుండా ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు సుధాకర్, పోతులరాజు, నంద్యాల టౌన్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## అహింసా మార్గంలో స్వాతంత్ర్యం సాధించిన ఘనుడు గాంధీ

నంద్యాల క్రైం, అక్టోబర్ 2, ప్రభాతవార్తః మహాత్మగాంధీ గొప్పతనం గురించి ఒక్క ముక్కలో చెప్పాలంటే ఆయన భారత దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహాత్ముడు అని చెప్పుకోవడం గొప్ప అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎన్నో కష్టాలు అవమానాలు భరించారని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషలు పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధిచాలంటే హింస ఒక్కటే మార్గం కాదని అహింసతోనే ప్రపంచాన్ని జయించవచ్చని నిరూపించిన వీరుడు మహాత్మగాంధీ అన్నారు. మహాత్ముని ఖ్యాతీ కేవలం భారతదేశానికి మాత్రమే పరిమితం కాదని ఖండంతరాలు దాటి



ప్రపంచ దేశాలు గాంధీ సిద్దాంతాలు అనుసరిస్తున్నాయన్నారు. ప్రపంచ దేశాలు గౌరవించి స్మరించుకుంటున్న మహాత్మగాంధీ మన జాతిపిత కావడం మన అదృష్టమన్నారు. న్యాయవాది విద్యను అభ్యసించి న్యాయవాది వృత్తిని చేపట్టిన గాంధీ ఆ వృత్తి జీవితంతో సరిపెట్టుకోకుండా పుట్టిన గడ్డకు విముక్తికల్పించేందుకు భరతమాతను స్వాతంత్ర్యం సిద్ధించేందుకు పోరాడిన వీరుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, కమిషనర్ రవిచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఎరువు.. బరువు..!

- ఇష్టారీతిగా ఎరువు,పురుగు, విత్తనాల ధరలు
- ఎమ్మార్పీ కంటే అధికంగా వసూలు
- రైతులను నిలువునా దోపిడి
- అధికారులు పేర్లు చెప్పి వసూల్లా..?
- తనిఖీలు నిర్వహించని వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులు



ఎమ్మిగనూరు అక్టోబర్02 ప్రభాతవార్త: జిల్లాలోని విజిలెన్స్ విభాగానికి కన్ను లోట్టపోయిందా..? అసలు విభాగంలో అధికారులు ఉన్నారా..? ఉంటే నెలకు ఎన్నిసార్లు తనిఖీలు చేస్తున్నారు.. ప్రభుత్వ ఆదాయింకు గండిపడకుండా చూస్తున్నారా..? అనే విషయాలను పరిశీలిస్తే అధికారులు విజిలెన్స్ ను వదిలి విజి(లెన్స్) గా మారారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో విజిలెన్స్ అధికారులుగా ఎనిచేసే కొంతమంది అక్రమ వ్యాపరస్థులతో చేతులు కలిపి అందిన కాడికి దండుకున్నారనే ఆరోపణలు లేకపోలేదు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత విజిలెన్స్ శాఖను ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారు. అవినీతిని కూకటి వేళ్లతో పెకలించి వేయాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీని కోసం ప్రభుత్వ కార్యాలయాలు, పౌరసేవల్లో అవినీతి నిరోధించేందుకు ఏసిబి కృషి చేస్తుంది. దీంతో అవినీతిపై ఫీర్యాదు వస్తుండటంతో ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసింది. ఈ ఫీర్యాదులను స్వయంగా ఆయా శాఖల అధికారులకు ఆదేశించడం జరుగుతుంది. అయితే ఫీర్యాదులు అందుకున్న శాఖాధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కోట్ల రూపాయలు దండుకుంటున్న అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు జాడే కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- అధికారుల పేర్లు చెప్పి వసూల్లా..?

ఎమ్మిగనూరు పట్టణంలో ఎరువులు, పురుగు, విత్తనాల దుకాణాల్లో అధిక ధరలకు రైతులకు విక్రయాలు చేస్తూ దోపిడి చేస్తున్నా అధికారులు స్పందించక పోవడంతో ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణా యాజమాన్యం ఆడిందే..పాడిందే పాటగా తయారైయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువ చేసే విత్తనాలు, పురుగు, ఎరువులను నిల్వ ఉంచి రైతులకు అధిక ధరలకు అంటగడుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఫర్టిలైజర్ పెస్టిసైడ్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో...

2లో

## గజవాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు..



: కాళరాత్రి అలంకారంలో అమ్మవారు

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్02, ప్రభాతవార్త శ్రీశైలక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న దసర మహోత్సవాల ఏడవ రోజైన ఆదివారంనాడు అమ్మవారికి ప్రాతకాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్టానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్టానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారి పూజలు జరిపించబడ్డాయి. రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్రపారాయణలు జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయం కాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీహోమం జరిపించబడ్డాయి. ఈక్రమంలోనే రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థానసేవ ,సువాసినీ పూజలు జరిగాయి.

**కాళరాత్రి అలంకారంలో అమ్మవారు:**

ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని కాళరాత్రి స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది. నవదుర్గలలో ఏడవ రూపమైన ఈదేవి నల్లటి దేహఛాయతో జుట్టు విరబోసుకోని పెడబొబ్బ నవ్వులతో రౌద్రరూపములో ఉంటుంది. ఈ దేవి ఉండి, చతుర్భుజాలు కలిగిఉండి, కుడివైపున అభయ హస్తాన్ని, వరముద్రను, ఎడమవైపు ఖడ్గము, లోహకంటకాన్ని ధరించి ఉంటుంది. కాళరాత్రి స్వరూపం చూడటానికి రౌద్రంగా ఉన్నప్పటికి ఈమె ఎల్లప్పూడూ శుభ ఫలితాలనే ఇస్తుంది. అందుకే ఈమెను శుభంకరి అని కూడా పిలుస్తారు. దసర మహోత్సవాలలో ఏడవనాడు కాళరాత్రిదేవిని పూజించాలని చెప్పబడింది. కాళరాత్రి దేవి దుష్ట శక్తులను నాశనం చేస్తుంది. ఈ దేవిని కేవలం స్మరించినంత మాత్రమే భూత,ప్రేత,పిశాచాదులు భయపడి పారిపోతాయని, ఈ దేవిని ఆరాదించడం వలన భయాలనేవేవి ఉండవని, స్వరదా సాధకుడు భయదూరడవుతాడని భక్తుల విశ్వాసం.

**గజవాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:**

ఈ ఉత్సవాలల్లో భాగంగా శ్రీస్వామి అమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా ఆదివారంనాడు గజవాహనసేవ జరిపించ బడింది. ఈ వాహనసేవలలో శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి గజ వాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి. ఈ కార్య క్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణిరెడ్డి, ఆలయ ఈఓ ఎస్.లవన్న, అర్చకస్వాములు, అదికారులు, భక్తులు శ్రీస్వామి అమ్మవార్లను తిలకించి పునితులైయా యరు.



## కాలరాత్రి దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

మహానంది, అక్టోబర్ 2, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమైన మహానందిలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. తెల్లవారుజామునే ఆలయంలో శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితులు రవిశంకర్ అవధాని అర్చక బృందం అధ్వర్యంలో ప్రత్యేక యాగశాలలో పూజాకార్య క్రమాలు నిర్వహించారు. ఈకార్య క్రమంలో ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, దాతలు పాల్గొన్నారు. కాలరాత్రి దుర్గాదేవి గాః శ్రీకామేశ్వరీదేవి అమ్మవారు కాలరాత్రి దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కామేశ్వరీదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరణలో తీర్చిదిద్దారు. యాగశాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శేషవాహనంపై కాలరాత్రి దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారుః శ్రీకామేశ్వరీదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి శేషవాహనంపై కాలరాత్రి దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందించారు. ఈకార్యక్రమంలో భక్తులు, దాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దేవరగట్టు సంబరం.. ఓ సమరమే..!

(మొదటి పేజీ తరువాయి)

**చరిత్రను అవలోకిద్దాం:** పూర్వం లోకకళ్యాణం కోసం వర్షాలు,పంటలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రుషులు,మహర్షులు నెరనికితాండ,కొత్తకోట గ్రామాల సమీపంలోని 800అడుగుల పైభాగాన ఉన్న దేవరగట్టు కొండపై యజ్ఞయాగాలు నిర్వహించేవారు. మహాయజ్ఞంగా దేవతమూర్తుల ఆశీస్సులకై నిర్వహిస్తున్న ఈ యజ్ఞాన్ని భగ్నం చేయాలనే దురాలోచనతో మణి,మల్లాసురుడు అనే ఇద్దరు రాక్షసులు రుషులు,మహర్షులపై దాడిచేసి చిత్రహింసలకు గురిచేస్తూ నరకయాతన పెట్టేవారు. రాక్షసులను ఎదురించలేక యజ్ఞాదాలు నిర్వహిస్తున్న రుషులు, మహర్షులు బ్రహ్మలోకానికి వెళ్లి బ్రహ్మను శరణుశరణు దేవాంటూ రాక్షసుల బారి నుండి రక్షించమని వేడుకొంటారు. బ్రహ్మ వారితో మాట్లాడుతూ మణి,మల్లాసురుల నుండి మిమ్మల్ని రక్షించాలంటే నావల్ల కాదు విష్ణుమూర్తి మిమ్మల్ని రక్షిస్తాడంటూ రుషులకు, మహర్షులకు బ్రహ్మ సూచిస్తాడు. దీంతో మహామునులు వైకుంఠం వెళ్లి విష్ణుమూర్తిని వేడుకుంటారు. రాక్షసుల బారి నుండి తమను ఇటు ప్రజలను రక్షించాలని విష్ణుమూర్తిని వేడుకుంటారు. విష్ణుమూర్తి వారితో మాట్లాడుతూ మణి,మల్లాసురులు శివుడి భక్తులు కాబట్టి వారిని నేనేం చేయలేను. మీకు రాక్షసుల బారి నుండి కాపాడాలంటే ఒక్క పరమేశ్వరుడు మాత్రమే మిమ్మల్ని రక్షించగలడని వారికి తెలియజేస్తారు. ఏం చేయలేక చివరకు కైలాసానికి రుషులు, మహర్షులు పయనమవుతారు. కైలాసం చేరిన వెంటనే లోకకళ్యాణం కోసం యజ్ఞాలు చేసుంటే మణి,మల్లాసురులు అనే రాక్షసులు విద్వంసం సృష్టించి భయాందోళనలకు గురిచేస్తున్నారని పరమేశ్వరుని వద్ద మొరపెట్టుకుంటారు. దీనికి పరమేశ్వరుడు స్పందించి మిమ్మల్ని రాక్షసుల బారి నుండి కాపాడుతానని రక్షణ కల్పిస్తానని వారికి వరమిస్తాడు. అప్పుడు వినాయకుడు,శక్తి తదితర ఐదురూపాలు కలిసి కాళబైరవునిలా పరమశివుడు అవతాం మెత్తుతాడు. తదనంతరం దేవరగట్టు కొండల్లో మణి,మల్లాసురులతో అతిభయంకరమైన ఘోరమైన యుద్ధం చేస్తాడు. కాళబైరవుడు మొదట మణి అనే రాక్షసుడితో యుద్ధం చేసి రాక్షసుడిని అంతచేస్తాడు. చనిపోయే సమయంలో చివరిసారిగా కాలబైరవున్ని మణి అనేరాక్షసుడు ఒక వరమివ్వాలని తన చివరి కోరికను తీర్చమని వేడుకుంటాడు. అప్పుడు పరమశివుడు నీవేం కోరుకుంటావో కోరుకో ఆ వరమిస్తానని మాట ఇస్తాడు. నాపేరు చిరస్థాయిగా ప్రతిఒక్కరికి చరిత్రలో గుర్తుండిపోయేలా ఉండాలని కాళబైదవుడిని మణి రాక్షసుడు వేడుకోగా కాళబైరవుడు వరమిస్తాడు. నీపేరులో ఉన్నముందు అక్షరం చరిత్రలో నిలిచిపోయే విదంగా ఎప్పుడు వినపడేలా ప్రతిఒక్కరికి గుర్తుండేలా 'మ'ణి అనే అక్షరం గుర్తుండేలా పేరుకు ముందుగా మాళవి మల్లేశ్వరిస్వామి అని ప్రతిఒక్కరు పిలువబడతావని వరమిస్తాడు. చివరకు రాక్షస మల్లాసురుడు కూడా యుద్ధంలో ఓడిపోయి ప్రాణాలు వదిలే చివరి సమయంలో కాళబైరవున్ని ఒక వరమివ్వాలని వేడుకుంటాడు. అప్పుడు మల్లాసురునితో కాళబైరవుడు నీవు ఏ వరంకావాలో కోరకోమంటాడు. అప్పుడు మల్లాసురుడు నాకు ప్రతిఏటా ఐదు మందిని బలివ్వాలని కోరుతాడు. దానికి సమ్మతించని కాళబైరవుడు నీకు చివరకు ప్రతిఏటా గొరవయ్య తొడబాగాన నుండి ఐదు పిడికెళ్లతో రక్తం ఇస్తారని వరమిస్తాడు. దీనికి సమ్మతించిని మల్లాసురుడు ఆనందిస్తూ ప్రాణాలు వదులుతాడు. పూర్వికులు, పెద్దలు పురాణకథ ఆదారంగా ఈ దేవరగట్టు ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుపుకుంటున్నారు. విజయానికి గుర్తుగా రుషులు, మహర్షులు, ప్రజలు కలిసి పార్వతి,పరమేశ్వరున్ని జైత్రయాత్రగా సింహాసనం కట్ట,రక్తపడి, సమీవృక్షము మీదుగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారు. తదనంతరం పరమేశ్వరుడు రుషులకు, మహర్షులకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నన్ను భక్తిశ్రద్దలతో కొలిచిన వారికి ఎల్లప్పుడూ కాపాడతానని వరమిస్తాడు. అలాగే దేవరగట్టు పైబాగాన కూర్మావతారం(తాంబేలు)లో మీకు దర్శనమిస్తానని పేర్కొంటారు. అప్పటి నుండి ఇప్పటిదాక ప్రతిఏటా దేవరగట్టు ఉత్సవాలు వైభవంగా భక్తులు,ప్రజలు జరుపుకుంటారు.

**బన్ని ఉత్సవం :** బన్ని ఉత్సవం అనగా మాళవిమల్లేశ్వరస్వామి జైత్రయాత్ర సందర్భంగా రాత్రి 12గం॥ల సమయంలో నెరణికి గ్రామం పూజారి ఇంటి నుండి విగ్రహమూర్తులు మేళతాళాలతో నెరణికి,నెరణికితాండ,కొత్తపేట,ఎల్లార్తి గ్రామాల ప్రజలు అంతా కలిసికట్టుగా వచ్చి పాలబాష చేసి ఎవ్వరు ఘర్షణలు పడకుండా దేవరగట్టు ఉత్సవాలు ప్రారంభిస్తారు. దేవతామూర్తుల విగ్రహాల తీసుకొని వచ్చేటప్పుడు పూర్వకాలం కొండ,గుట్టలు,చెట్లు ఉండడంతో విషసర్పాలు,జంతువుల బారినుండి మనుషలను రక్షించుకొనుటకు కర్రలు,దివిటిలు భక్తులు వెంట తీసుకొని వస్తారు. అప్పుడు ఎవరైన పొరబాటున గాయాలైతే పసుపు(బండారు)రాస్తే గాయాలు మానుతాయని క్షేమంగా ఉంటారని నేటికి భక్తుల అపార నమ్మకం. అలాగే 800అడుగు పైబాగాన ఉన్న దేవరగట్టు(కొండ) దసం (విజయదశమి) రోజున మాళవి మల్లేశ్వరస్వాములకు కంకణా దారణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. జైత్రయాత్ర సందర్భంగా కర్రల సమరం,గొరవయ్యల ఆట,దేవదాసిల నృత్యం,గొలుసు తెంపుట,రథోత్సవం ఏడురోజుల పాటు ఆంధ్రప్రజలేకాక కర్ణాటక, మహారాష్ట్ర, బెంగుళూరు,శిరుగుప్ప,బళ్లారి,తక్కెలకోట తదితర ప్రాంతాల నుండి భక్తులు అత్యధికంగా తరలివచ్చి ఉత్సవాలలో పాల్గొని మొక్కును తీర్చుకుంటారు.

## రుద్రుని శక్తి రూపమే 'దుర్గ'..

**(మొదటి పేజీ తరువాయి)** ఆదిపరాశక్తి అంటే స్త్రీ శక్తికి, వ్యక్తిత్వం. చూసేందుకు అమ్మవారు ఎని మిది లేదా పది చేతులతో దర్శనమిస్తుంటుంది.. అందుకే ఆమెను అష్టభుజ లేదా దశ భుజధారిని అని అంటారు.. సింహాన్ని అధిరోహించిన దుర్గమ్మ పాదాల కింద మహిషాసురుడిని సంహరిస్తూ ఉగ్రరూపంలో ప్రదర్శిస్తుంటుంది.. శక్తి స్వరూపమైన అమ్మవారు దుర్గాష్టమి రోజున భక్తులకు పూజలు అందుకుంటుంది.. ప్రతి నెల శుక్ల పక్షం 8వ రోజున దుర్గాష్టమి జరుపుకుంటారు.. అయితే అన్నింటీ కంటే ఆశ్వయుజ మాసంలో వచ్చేదే అన్నిటికంటే ముఖ్యమైనది..పెద్దలు తమ పిల్లలను పాఠశాలలో చేర్చే వయసు గనుక వచ్చినట్లైయితే పిల్లల తల్లిదండ్రులు ఇతర రోజుల కంటే దుర్గాష్టమి లేదా విజయదశమి రోజున విద్యాభ్యాసం చేయించడం ఉత్తమంగా భావిస్తారు.. ఈ రోజుల్లో గనుక చిన్నారుల చేత "ఓంకారం" రాయించి విద్యాభ్యాసం చేయిస్తే చదువు బాగా వస్తుందని విశ్వసిస్తారు..ఇక వ్యాపారులు తమ షాపులు లేదా సంస్థలను పూలతో అలంకరించుకుని దుర్గాదేవి పూజ చేసుకుంటారు.. కొత్తగా వ్యాపారం ప్రారంభించేవారు దుర్గాష్టమి, విజయదశమి రోజుల్లో ఆరంభించడం శుభ సూచకంగా భావిస్తారు.. ముఖ్యంగా సినీ పరిశ్రమలోనూ ఈ నమ్మకం ఉంది.. ఈ రోజుల్లో అనేక సినిమాలను కూడా విడుదల చేస్తారు.. స్త్రీ, పురుషులనే తేడా లేకుండా అందరూ దుర్గాదేవిని పూజిస్తారు.. దుర్గాష్టమి రోజున ఉపవాసం ఉంటారు.. నవరాత్రులను పురస్కరించుకుని భక్తులు శక్తిపీఠాలను దర్శించుకుంటారు.. దుర్గాష్టమి, విజయదశమి విశేష పర్వదినాల్లో ప్రత్యేకంగా అమ్మవారి ఆలయాలకు వెళ్లి పూజలు చేయించుకుంటారు.. దుర్గాష్టమి రోజున ఆయుధాలకు, వాహనాలకు పూజ చేస్తారు.. దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపిణి అమ్మవారు దుర్గాదేవి.. ఈ రూపంలో అమ్మవారు దుర్గముడు అనే రాక్షసుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి..

**పురాణాలను పరిశీలిస్తే:** దేవతలు భండాసురుడనే రాక్షసుని బారి నుండి రక్షించుకునేందుకు ఆదిపరాశక్తి తప్ప వేరే మార్గం లేదని తలచి ఆ మహాశక్తి కోసం ఒక మహా యజ్ఞాన్ని నిర్వహించి ఆ యజ్ఞ గుండంలో వారి వారి శరీర భాగాలను ఖండించుకుని ఆహుతి అయ్యారు.. దీంతో ఆ జగన్మాత సంతసించి కోటి సూర్య కాంతులతో ప్రత్యక్షమై వారికి అభయమిచ్చి భండాసురున్ని సంహరించి వారి అభీష్టం నెరవేస్తుంది.. ఆ దేవి పాడ్యమి మొదలు నవమి వరకు ఒక్కోరోజు ఒక్కొ రాక్షసున్ని వధించసాగింది.. ఆ ఆది పరాశక్తి నుండి ప్రకటితమైన వివిధ శక్తులు నవదుర్గలుగా శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిధాత్రి అను రూపాలతో ఆ దేవి ఆరాధనలు అందుకోసాగింది..

**దుర్గాష్టమి రోజు ఏం చేయాలి:** దుర్గాదేవికి నమస్కరం చేయడానికి భక్తులు ప్రతి నెల వ్రతాన్ని పాటిస్తారు.. అష్టమి తిధిలో స్త్రీ, పురుషులు ఇద్దరూ ఆ రోజు ఉపవాసం ఉంటారు.. బియ్యం, కాయధాన్యాలు, గోధుమలను ఏ రూపంలోనైనా ఉపవాసం రోజు మాత్రం భుజించకూడదు.. అందువల్ల ప్రజలు వ్రతం రోజు పండ్లు, పాలను ఆహారంగా తీసుకుంటారు.. అంతేకాకుండా ఆ రోజు వేకువజామునే నిద్రలేస్తారు.. అనంతరం ధ్యానం చేసి దుర్గాదేవిని ప్రార్థిస్తారు.. ఎల్లప్పుడు వెలుగుతూ ఉండే చమురు దీపాన్ని వెలిగిస్తారు.. దీన్ని అఖండ జ్యోతి అని పిలుస్తారు.. దేవత ఆశీర్వాదం కోసం అమ్మవారి కథ లేదా దుర్గా సప్తశతిని పఠిస్తూ ఆ రోజు గడుపుతారు,,కొంతమంది చిన్నారులు కూడా అమ్మ వారికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పూజను కుమారీ పూజ అని అంటారు..

ఈ శక్తి కనుక లేకుంటే శివుడైనా ఏమి చేయలేడని శివుని యొక్క శక్తి రూపమే 'దుర్గ' అని ఆదిశంకరాచార్యులు పేర్కొన్నారు..ఈ అమ్మవారు రాత్రి రూపం గలదని, పరమేశ్వరుడు పగలు రూపం కలవాడని ఈ దేవిని రాత్రి సమయాల్లో అర్చిస్తే సర్వపాపాలు నాశనమవుతాయని సమస్త కోరికలు సిద్ధిస్తాయని మత్స్య పురాణం మనకు తెలియచేస్తోంది..

**అష్టమి, తిథి:** అక్టోబరు 2 ఆదివారం సాయంత్రం 6.28కి ప్రారంభమై అక్టోబరు 3 సాయంత్రం 4.50 వరకు ఉంది..సూర్యోదయానికి తిధిని పరిగణలోనికి తీసుకుంటారు కాబట్టి దుర్గాష్టమి అక్టోబరు 3వ తేది సోమవారం జరుపుకుంటారని పండితులు తెలుపుతున్నారు..

## ఎరువు..బరువు..!

**(మొదటి పేజీ తరువాయి)** ఎమ్మిగనూరులో ఉన్న ఎరువులు, పురుగు, విత్తనాల దుకాణాల నుంచి జిల్లా అధికారులు, స్థానిక అధికారులు ఏలాంటి తనిఖీలు నిర్వహించకుండ ఉండేందుకు వారికి మామూళ్లు ఇవ్వాలని ఒక్కో దుకాణం నుంచి వేల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే అధికారులు అధిక ధరలకు విక్రయాలు నిర్వహిస్తున్నా తనిఖీలు చేసేందుకు ముందుకు రావడం లేదని రైతులు చర్చించుకుంటున్నారు.

**- రైతులను నిలువునా దోపిడి..!**

రైతు ప్రయోజనాలను సర్కార్ పూర్తిగా గాలికొదిలేసింది. కీలకమైన ఎరువుల విషయంలోనూ చేతులెత్తేసింది. రాయితీలు ఇవ్వడం అటుంచి కనీసం ధరలకు అందుబాటులో ఉండేలా చూడటంలోనూ విఫలమైంది. దీంతో ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ విచ్చలవిడిగా సాగుతోంది. ఆర్బికేల్లో అమ్మకాలు పడకేయడంతో ఎరువుల వ్యాపారులు ఇష్టారీతిగా ధరలు పెంచేసి రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. అన్నిరకాల ఎరువులపై డిమాండ్, రైతుల అవసరాన్ని బట్టి రూ.100 నుంచి రూ.300 వరకు అదనంగా ముక్కుపిండి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులకైతే కంపెనీవాళ్లే భారీగా ధరలు పెంచారని చెబుతూ ఎమ్మార్పీ కన్నా అదనంగా పిండుకుంటున్నారు. దీంతో ఆ రకాల ఎరువులను వాడలేక రైతులు ప్రత్యామ్మాయాలు వెతుకుంటున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో మిగిలిన కాంప్లెక్స్ ఎరువులకు కూడ గిరాకీ పెరుగుతుండటంతో వ్యాపారులు సోమ్ము చేసుకుంటున్నారు. కట్టడి చేయాల్సిన వ్యవసాయశాఖ అధికారులు చోద్యం చూడటం విమర్శలకు తావిస్తోంది.

**- చోద్యం చూస్తున్న అధికారులు..!**

నకిలీ విత్తనాలు అమ్మితే పిడియాక్టు కింద కేసులు నమోదు చేస్తామని, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లేసెన్సులు రద్దు చేస్తామని ప్రభుత్వం హెచ్చరిస్తున్నా ఎరువుల వ్యాపారుల్లో ఎటువంటి మార్పు కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో సిండికేట్ దందా ప్రారంభించి రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. ధర కూడ వారు చెప్పిన దానికే కొనుగోలు చేయాల్సి ఉందని, ఎమ్మార్పీ కంటే అధికంగా ఎందుకు అమ్ముతున్నారని ప్రశ్నిస్తే కొంటే కొను లేదంటే మరో దుకాణంకు వెళ్లు అని రైతులను దబాయిస్తున్నారని రైతులు వాపోతున్నారు. రైతు అన్ని దుకాణాలకు తిరిగి తిరిగినా అంతా ఒకే ధర ఉందని దీనంతటకి కారణం అందరు కలసి సిండికేట్ గా ఏర్పాడి వ్యాపారం చేయడమే ఇందుకు కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాదాపు వందల సంఖ్యలో ఉన్న ఎరువులు, పురుగు మందు దుకాణా వ్యాపారులంత కలసి సిండికేట్‌గా మారి ఒక్కో ఎరువు బస్తాపై రూ.100 నుంచి రూ.300 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఎరువుల వ్యాపారులు రైతులను నిలువునా దోపిడి చేస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు, విజిలెన్స్ అధికారులు కనీస తనిఖీలు చేస్తున్న పాపానపోకపోతుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారికి అంతా తెలిసే నిద్ర నటిస్తున్నారని అందుకు కారణాలు ఏమిటన్నది అర్థం కావటం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎరువుల ధరలు రైతులకు చుక్కలు చూపెడుతున్నాయి. పంటలకు కీలక సమయం కావడంతో వ్యాపారులు చెప్పిందే రేటుగా మారింది. కాంప్లెక్స్, డిఏపి రకం ఎరువులను ఎమ్మార్పీ కన్నా అధికంగా అమ్ముతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. అదేమంటే కంపెనీలే ధరలు పెంచామని ఒకసారి, కాదు సరఫరాను తగ్గించడంతో డిమాండ్ పెరిగిందని మరోసారి చెబుతుండటం గమనార్హం.

## మారెమ్మ గుడి నిర్మాణమునకు రూ 50వేలు విరాళం

**కోవెలకుంట్ల,అక్టోబరు 2,ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన మారెమ్మ గుడి పుర:నిర్మాణమునకు యంయల్ఎ కాటసానిరామిరెడ్డిరూ 50000విరాళమును అందించారు. ఆదివారము స్థానిక కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి పూజలు చేసిన అనంతరము అయన పట్టణంలో నిర్మాణము జరుగుతున్న మారెమ్మ గుడిని సందర్శించారు అక్కడ గుడి నిర్మాణము కార్యక్రమము చూసిన అయన తన వంతు సహాయంగా రూ 50000నగదు ను కమిటి సభ్యులకు అందించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి జిసిఅర్ సుధీరుకుమారెడ్డి, ఎపి యన్‌జిఓ సంఘం మాజీ రాష్ట్ర ఉపాద్యాక్షులు గువ్వల రామకృష్ణారెడ్డిలు ఉన్నారు.

## సరస్వతి అలంకరణలో అమ్మవారు

**పత్తికొండ,అక్టోబరు 2,ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈర్లదిన్నె రమేష్,రాజ్‌గుప్తాల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన,మహామంగళారతి తదితర పూజలు చేశారు. మాజీ ఎంపిపి నాగరత్నమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపిపి నాగరత్నమ్మకు ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. అలాగే భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

## పత్తికొండపై టి.డి.పి జెండా ఎగురవేస్తాం : మాజీ డిప్యూటి సి.యమ్ కె.యి క్రిష్ణమూర్తి

**(మొదటి పేజీ తరువాయి)** తప్పక విజయం సాదిస్తుందన్నారు.ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో టి.డి.పి రాష్ట్రనాయకులు కె.యి వేణుబాబు,టి.డి.పి జిల్లా కార్యవర్గసభ్యులు ఆలంకొండ నబిసాహెబ్,మండల టి.డి.పి అధ్యక్షులు కటారుకొండ మర్రిశ్రీరాములు,బొంతిరాళ్ల రఫీ,మాదపురం గురుస్వామి,ప్రసాదు, కోయిలకొండ సర్పంచు లక్ష్మిఈశ్వరయ్యగౌడు, శేఖర్‌గౌడు,బైటగేరి గంగప్ప,కున్నూరు క్రిష్ణయ్య,చిట్యాల సర్పంచు రాజేశ్వరిగౌడు, చుంచు ఎర్రగుడి ప్రకాశ్‌గౌడు, శేఖర్‌గౌడు, ఆలంకొండ రఫిసాహెబ్,లక్ష్మినారయణ,కటారుకొండ వెంకటేశ్వరరెడ్డి, లాలుమానుపల్లె కాలేసాహెబ్, మదారు సాహెబ్, పందిర్లపల్లె మెహన్,కంభాలపాడు మెహన్‌రెడ్డి,బాపలదొడ్డి సురేశురెడ్డి,ఆదినారయణ,గోసి వెంకటరాముడు,సోమెంజి,రామకృష్ణాపురం దామోదర్ నాయుడు,అమకతాడు మధుసూధన్‌నాయుడు,బోయరాముడు, హనుమంతు, గుమ్మకొండ వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## దేశ నాయకులే మనకు ఆదర్శం....

**కర్నూలుక్రైమ్, అక్టోబర్, 02,ప్రభాతవార్త :** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి జైలు జీవితం అనుభవించి మనకు స్వాతంత్ర్యం సంపాదించిపెట్టిన దేశ నాయకులే మనకు ఆదర్శమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు వారి సేవలను కొనియాడారు.ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జాతిపిత మహాత్మాగాంధీ 153 వ జయంతి,లాల్ బహదూర్ శాస్త్రి 118వ జయంతి కార్యక్రమంలో వారు చేసిన సేవాల గురించి కార్యకర్తల సమావేశంలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ భారతభూమి తలరాతను మార్చిన విధాత అని ఎలాంటి పదవులు కోరని పావన మూర్తి భారత దేశ ప్రజలు హృదయాలు ఏలిన చక్రవర్తి యావత్ భారతాన్ని ఏకతాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సిద్దంచడంలో కీలకపాత్ర పోషించి దేశం పై చెరగని ముద్రవేశారని తెలిపారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేసుకున్నారని సుధాకర్ బాబు ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు.మాజీ భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే హోంశాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు.అనంతరం నెహ్రూ సానిహిత్యంతో ప్రధానమంత్రి కాగలిగారని ఆయన సేవలను కొనియాడారు.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం నందలి మహాత్మ గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటములకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.స్థానిక కొండరెడ్డి బురుజు వద్ద గల గాంధీ పార్కు నందలి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కె పెద్దా రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిలు సి అశోకరత్నం దామోదరం రాధా కృష్ణ ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజ్ బీసి సెల్ చైర్మన్ లాయర్ మద్దిలేటి ముస్లిం మైనార్టీ సిటి సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ గుప్త బివి సుబ్రమణ్యం శివానంద్ అభినాయుడు మహిళా కాంగ్రెస్ సిటి అధ్యక్షురాలు ఎస్ ప్రమీల సుంకన్న దేవదాసు వెంకటలక్ష్మీ మద్దమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం

**- పి.డి అమర్‌నాథ్‌రెడ్డి**

**ఓర్వకల్లు, అక్టోబర్-2,ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతి తోనేదేశ ప్రగతి సాధ్యమని,ఉపాధిహామి పథకం ద్వారా పనులను గుర్తించిగ్రామీల అభ్యున్నత కోసం సుస్థిర ఆస్తులు వుండేలా కృషి చేద్దామనిద్యామా పీడి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు.గాంది జయంతిని పురష్కరించుకొనిఆదివారం ఓర్వకల్లు, హుసేనాపురం గ్రామలలో గ్రామసభ నిర్వహించారు.ముందుగా మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళలు అర్పించారు,ఈ సందర్భంగా పీడి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం,ఉపాధిహామి పథకం ద్వారానే సాధ్యమవుతుందన్నారు.గ్రామలలో పనులు అడిగిన కూలీలం దరికి పనులను కల్పించుటకు ప్రణాళికలోభాగంగా పనులను గుర్తించాలన్నారు.కూలీలు పనులను ఎక్కువ సమయం చేస్తూ అధిక వేతనం పొందాలని అన్నారు.ప్రజల భాగస్వామ్యంతో పనులను గుర్తించి సామాజిక భాద్యతగా పనుల గుర్తింపులో పాల్గోనాలని అధికారులకు సూచించారు. జెడ్పీటీసి రంగనాధ్‌గౌడ్, సర్పంచులు తోట అనూష,గోవర్ధనమ్మ,కోర్స్ డైరక్టర్ నాగ ఎర్రమల,ఏపీఓ సాయినాథ్, నాయకలు చంద్రశేఖర్‌రెడ్డి,పెద్దస్వామి,నాగతిరుపాలు,గోపారమణరెడ్డి,గ్రామపంచాయితి కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లు మార్చి తమవనడం తగదు

**వెల్దుర్తి, అక్టోబర్2,ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లు మార్చి తమవనడం సిగ్గుచేటని బిజెపి సంచారజాతు రాష్ట్ర అధ్యక్షులు అరబోలు చంద్రశేఖర్ అన్నారు. అభివృద్ధి నిరోధక పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపోరు యాత్ర మండల కేంద్రమైన వెల్దుర్తి పాతబస్టాండ్‌లో ఆదివారం మండల అధ్యక్షులు బోయిని కోటియాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఈడిగ రంగగౌడ్,నంద్యాల పార్లమెంట్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షులు శిల్పాజ్యోతిరెడ్డి,మండల ఇంచార్జ్ మద్దిలేటియాదవ్‌లు హాజరై మాట్లాడారు.రాష్ట్రంలో మహిళలకు భరోసా అన్నదే పోయిందన్నారు.ఎక్కడ చూసిన అరాచకాలు ఎక్కువయ్యాయన్నారు.ఇసుక,మైనింగ్ మాఫియాతో పాటు లిక్కర్ మాఫియా యదేచ్చగా కొనసాగుతూ రాష్ట్రం అదోగతి పాలయ్యిందన్నారు.కరోనా కష్టకాలంలో వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించిన ఘనత మన దేశ ప్రధాని నరేంద్రమోడికే దక్కుతుందన్నారు.పేదప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం మారాలన్నారు.అంత్యోదయ సాధనే బిజెపి లక్ష్యం అన్నారు.అనంతరం బాలు ఆధ్వర్యంలో వెల్దుర్తికి చెందిన యువత బిజెపిలో స్వచ్ఛందంగా చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామానాయుడు,శాంతి,షేక్షావలి,లలితాబాయి,మహేశ్వరి,గులాం,గోరబాష తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల క్లయిమ్స్‌ను పరిష్కరించాలి

**దేవనకొండ,అక్టోబరు 2,ప్రభాతవార్త :**

పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ రంగ కార్మికుల క్లయిమ్స్‌ను పరిష్కరించాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నర్సారావు,ఏపి బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి వడ్డే వీరస్వామి,ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ రహమ్మతుల్లాలు అన్నారు. ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన దేవనకొండలోని తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఇప్పటికే బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌ల నిధులు కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మిక బోర్డులోని నిధులను కార్మికుల ప్రయోజనాలకే ఖర్చు చేయాలని గుర్తుచేశారు. భవన నిర్మాణ రంగాన్ని కాపాడి కార్మికులను ఆదుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సిపిఐ మండల నాయకులు వెంకటేశ్వర్లు, నెట్టెకల్,ఏపి బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి అనుబంధం) నాయకులు సుల్తాన్,వీరాంజనేయులు,కృష్ణ,కేసన్న,నాగేంద్ర,రవికుమార్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం, వాలెంటీర్లకు గ్రామ సభ

**వెలుగోడు, అక్టోబర్ 2,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెలుగోడు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి, వాలెంటీర్లకు సర్పంచ్ వేల్పుల జైపాల్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఆదివారం జరిగిన గ్రామ సభలో ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అయితే గ్రామ సభపై ప్రజలకు సమాచారం ఇవ్వక పోవడంపై విమర్శలు వెలవడ్డాయి.ప్రజలు లేక పోతే తీర్మానాలు,గ్రామ స్వరాజ్యం కోసం జగనన్న ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ గురించి ప్రజలకు ఎలా తెలుస్తుందని, అన్ని గ్రామ సభలో చర్చించడం జరుగుతుందని అయిన ప్రజలకు సమాచారం ఇవ్వక పోవడం విచారకరమని పలువురు అన్నారు. దీనిపై ఈఓఆర్డీ వెంకటరెడ్డి మాట్లాడుతు గ్రామ సభపై ప్రజలకు దండోరా ద్వారా, పేపరు ప్రకటన ద్వారా ఇవ్వాల్సిన భాధ్యత కార్యదర్శిదేనని ఆయన తెలిపారు. ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండ చూడాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి.లాలం రమేష్, కో-ఆప్షన్ మెంబర్ సులేమాన్, యం.పి.టి.సి.లు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**బేతంచెర్ల, అక్టోబర్2,ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది.లైఫ్ యువనేత్ర సేవా సమితి,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్‌రెడ్డి,ముర్తుజావలి,నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి,ప్రముఖ పారిశ్రామికవేత్తలు గుండా గోపాల్,గౌరు ఉసేన్‌రెడ్డిలు ప్రారంభించారు.అనంతరం 122మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేశారు.కర్నూలు రక్తనిధి టెక్నీషియన్లు మహేష్,జగదీష్‌లు రక్తదాతల నుండి రక్తాన్ని సేకరించారు. లైఫ్ యువనేత్ర సభ్యులు,పలువురు ప్రముఖులు,యువకులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**బనగానపల్లెరూరల్, అక్టోబర్2,ప్రభాతవార్త:** బనగానపల్లె పీఆర్టీయూ మండల శాఖ కార్యాయలంలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.బనగానపల్లె మండల శాఖ అధ్యక్షులు బాలమద్దిలేటి ఆధ్వర్యంలో 153వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు.ఈ కార్య క్రమంలో పీఆర్టీయూ బనగానపల్లె మండలశాఖ ప్రధాన కార్యదర్శి దసగిరి,రాష్ట్ర కౌన్సిలర్ ప్రసాదరెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు రామపుల్లారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి ముకుందారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఉసేన్‌వలి,జిల్లా కౌన్సిలర్ మహమ్మద్ అనిఫ్,మండల శాఖ నాయకులు నాగేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి,వెంకటశివుడు,షాషావలి,రఫి,లక్ష్మినారాయణరెడ్డి,జనార్ధన్,ఇమాంబాషా పాల్గొన్నారు.

## సమరత ద్వారా బడుగులకు వెంకన్న దర్శనం

**బనగానపల్లె, అక్టోబర్2,ప్రభాతవార్త :** సమరత సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో ఎస్సీ,ఎస్టీ,మత్స్యకారులు,ఇతర బిసి కులాల వారికి తిరుమల వెంకన్న ఉచిత దర్శన సదుపాయాన్ని కల్పించారు.ఇందులో భాగంగా ఆదివారం వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి నాలుగు బస్సులను బనగానపల్లె నుండి తిరుమలకు లాంఛనంగా ప్రారంభించారు.సమరత నిర్వాహకులు నాగమల్లారెడ్డి,శంకరయ్యల ఆధ్వర్యంలో బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె,అవుకు మండలంలోని గడ్డమాకులపల్లె,సంజామల మండలంలోని కమలపురి గ్రామాలకు చెందిన పేదలను నాలుగు బస్సుల్లో తిరుమలకు స్వామివారి దర్శనార్థమై తొలి విడతగా పంపారు.ఈ సందర్భంగా వైసీపీ నేత కాటసాని తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వెంకన్న దర్శనం కల్పించడం శుభపరిణామని అందున దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో ఈ అవకాశం వారికి కల్పించడం ఆనందదాయకమన్నారు.రాబోయే రోజుల్లో మరింత మంది పేదలకు సమరత సేవా ఫౌండేషన్ వారు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సమరత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ మాధవరెడ్డి,దమ్మాల వెంకటసుబ్బయ్య,జగన్నాథరెడ్డి, రామచంద్రారెడ్డి, 6వ వార్డు మెంబర్ కుమ్మరి సురేష్,యాదగిరి,శ్రీనివాసులు,నాగమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## జాతిపిత గాందీజీ బాటలో పయనిద్దాం

**కోవెలకుంట్ల, అక్టోబరు 2,ప్రభాతవార్త :** మనమందరము నేడు స్వేచ్ఛాయుత జీవితము గడుపుతున్నామంటు అ మహనుమావుని చలువేనని మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి అన్నారు. గాంగిజీ జయంతి పురస్కరించుకుని స్థానిక అమ్మవారిశాల వద్ద ఉన్న గాందిజీ,లాల్‌బహదూర్ శాస్రి విగ్రహాలకుగడ్డంనాగేశ్వరరెడ్డి పూలమాల వేసి నివాలు అర్పించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ అయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని కోరారు.అలాగే బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిజ్జిగాళ్ల లింగాన్న మహాత్ముని విగ్రహానికి ఊపమాల వేసి నివాల్లు అర్పించారు.అలాగేస్థానిక రోటరీ క్లబ్ నందూ అద్యక్షులు బాలాజీ సింగ్ గాందిజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. వీరితో పాటు గ్రామ పంచాయితీ కార్యాయలంలో ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి ఈఓ బాలాంజనేయులు నేతృత్వంలో గాందిజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాల్లు అర్పించారు.అలానంత గ్రామ సభ నిర్వహించారు.

## పన్నులు సకాలంలో చెల్లించాలి

**పత్తికొండ, అక్టోబర్2,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణ ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కొమ్ముదీపిక,మాజీ ఎంపిపి నాగరత్నమ్మలు అన్నారు.ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు నీటి పన్ను,కుళాయి పన్ను,ఇంటి పన్నులు చెల్లించాలని సూచించారు.అలాగే పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు లేఔట్ పర్మిషన్ తీసుకోవాలని వారు సూచించారు.గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా లేఔట్లు వేస్తే అటువంటి లేఔట్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వడం జరగదని వారు తెలిపారు.పట్టణంలో ప్రజలు చెత్తచెదారం ఎక్కడబడితే అక్కడ వేయకుండా చెత్త కుండీలలో చెత్తవేసి పట్టణ శుభ్రతకు ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు.వీధుల్లో ఎక్కడపడితే అక్కడ అక్రమ కట్టడాలు కట్టకూడదని వారు తీర్మానం చేశారు.రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్రభుత్వం సూచించిన విధంగా లేఔట్లు వేసుకుని గ్రామ పంచాయతీకి పన్నుతోపాటు పర్మిషన్ తీసుకోవాలని వారు తెలియజేశారు.అనంతరం గాంధీజీ జయంతి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సుంకన్న,సురేంద్ర,లింగన్న,బాషా తదితరులు పాల్గొన్నారు.

## అవుకులో గ్రామసభ

**అవుకు, అక్టోబర్2,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈవో అశ్విన్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి,సర్పంచ్ గుర్రమ్మలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మొదటగా గాంధీజీ చిత్రపటానికి చల్లా రఘునాథరెడ్డి పూలమాలవేసి ఘననివాళులర్పించారు.అనంతరం గ్రామంలోని సమస్యల పై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా చల్లా రఘునాథరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,గ్రామ వలంటీర్లు,వార్డు మెంబర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు లేని గ్రామ సభ

**-గ్రామసభలకు అధికారులు ధుమ్మా -చుట్టపుచూపుగా విస్తరణ అధికారి**

**నందవరం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని స్థాపించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ గ్రామాల్లో సచివాలయాలు ఏర్పాటు చేస్తు దానికి సంబంధించి కోట్ల వ్యయంతో వివిధశాఖల అధికారులను నియమించడం విధితమే. దీనికి విరుద్దంగా మండల ప్రజాపరిషత్ అధికారులు వ్యవహారిస్తున్నారు. మండల పరిధిలోని గురజాల గ్రామసభను జరపాలని అధికారులు, ప్రజాప్రతినిధులు అదేశాలు జారీచేశారు. ఆదివారం గాంధీజయంతి కావడంతో గ్రామ సభకు గ్రామప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి సచివాలయం దగ్గరకు తరలివస్తే అధికారులు లేక ప్రజలు వెనుతిరిగారు. గ్రామసర్పంచ్, పంచాయితీ అధికారులు తప్పుదోవపట్టకుండా నిఘాపెట్టాల్సిన గ్రామ విస్తరణ అధికారి తమ గ్రామానికి చుట్టపుచూపుగా వచ్చి వెళ్లె సమయంలో గ్రామ సర్పంచ్ ఆ అధికారికి ఎందుకు వెళ్తున్నారని అడగగా మీ గ్రామం మీ ఇష్టం ఏమైనా చేసుకో, మీకిష్టమైన వారికి చెప్పుకో అని తమ దగ్గర ఉన్న అల్పాహారం అక్కడే పెట్టి వెళ్లిపోయారని సర్పంచ్, జనం విస్తరణ అధికారిపై నిప్పులు చెరిగారు. ప్రజా వ్యవస్థను కాపాడాల్సిన అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహారిస్తుంటే ప్రజావ్యవస్థకు దిక్కెవరని ఆ గ్రామంలోని ప్రజలు గుస గుసలాడుతున్నారు. అధికారులు లేని గ్రామసభలో సర్పంచ్ అధ్వర్యంలో నిర్వహించి ముగింపు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతా అధికారులు కిందిస్థాయి అధికారులపై నిఘావేసి ప్రజావ్యవస్థను కాపాడాలని ప్రజలు కోరారు.

## స్వాతంత్య్ర సమరయోధుల సేవలు మరువలేనివి

**- ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాలు నాగరాజు**

**ఆలూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త :** స్వాతంత్య్ర సమరయోధుల సేవలు మరువలేనివని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాలు నాగరాజు,ఉపాధ్యాయులు ఉరుకుంద,సూర్య నారాయణ,మురళీధర్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో మహాత్మగాంధీ,జైకిసాన్ జైజవాన్ నినాద కర్త లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతిల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్య్ర పోరాటంలో శాంతియుతంగా పోరాడి భారతదేశానికి ఆంగ్లేయుల నుండి విముక్తి చేయించిన గొప్ప మహానీయులని అన్నారు. వారు చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిమ్మప్ప,గోవిందప్ప, రామకృష్ణ, రామకృష్ణారెడ్డి,హనుమంతప్ప,ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు - ఎస్ఐ'

**కొలిమిగుండ్ల, అక్టోబరు 2, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పాత నేరస్థులు నేరాలకు పాల్పడితే కఠినచర్యలు చేపడతామని కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి పెర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రౌడీ షీటర్లకు ఎస్ఐ రమేష్‌రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. తెలిసో తెలియకో తప్పులు చేసి నేరస్థులుగా ముద్ర వేసుకొని రౌడీ షీటర్లుగా పేర్లు నమోదు చేసుకొని వుంటారని, ఇప్పటికైనా అటువంటి వాటికి దూరంగా వుండి, శాంతియుత జీవనం కొనసాగించాలని ఎస్ఐ రమేష్‌రెడ్డి సూచించారు. సత్ప్రవర్తనతో మెలిగితే ఉన్నతాధికారులు భవిష్యత్తులో రౌడీషీట్లు ఎత్తివేసే అవకాశం వుంటుందని ఆయన పెర్కొన్నారు. కాదని గొడవలు సృష్టిస్తే మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 2,ప్రభాతవార్త :** సత్యం,ప్రేమ ఎక్కడ ఉంటాయో అక్కడ ఎల్లప్పుడు శాంతి ఉంటుందని మహాత్మగాంధీ చెప్పిన సూక్తులను ఆర్‌జెఎఫ్ (రాయలసీమ జర్నలిస్ట్స్ ఫోరం సభ్యులు)గుర్తు చేసుకున్నారు. జాతిపిత గాంధీ మహాత్ముడి జన్మదినం సందర్భంగా రాయలసీమ జర్నలిస్టు ఫోరం సభ్యులు కర్నూలులోని జిల్లా పరిషత్ వద్ద గాంధీ మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాయలసీమ జర్నలిస్టు ఫోరం ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో గాంధీ సేవలు మరువలేనివని గాంధీ కలలు కన్న భారతదేశం రావాలని ఆకాంక్షించారు. అలాగే ఎస్ నాగరాజు మాట్లాడుతూ ప్రపంచానికి అహింస,సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహానీయుడు మహాత్మగాంధీ అన్నారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ డి,షరీఫ్,అశోక్‌కుమార్,ఎం నాగేంద్ర,సభ్యులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గాందీ కలలుగన్న స్వరాజ్యం ఇదే- ఎంపిడిఓ

**జూపాడుబంగ్లా , అక్టోబర్ 2, ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల ద్వారా జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం నెరవేరుతుందని ఎంపిడిఓ మంజులావాణి అన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని తంగడంచ గ్రామపంచాయితీ కార్యాలయంలో ఆదివారం సర్పంచ్ ఈదుల ఈశ్వరరెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అవినీరహిత పాలనే లక్ష్యంగా సిఎం చేసిన గొప్ప ప్రయత్నమే సచివాయలయ వ్యవస్థ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు రమణమ్మ, సూపరిన్‌డెంట్ జ్యోతి, ఎపిఎం

## ఒక్కరోజులోనే నెలవర్షపాతం నమోదు - అత్యధిక వర్షపాతం 273.2 మి.మి నమోదు

**నంద్యాల విద్య, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీవర్షాలకు జిల్లావ్యాప్తంగా కురిసిన వర్షానికి సమీపంగా నెలరోజుల వర్షపాతం నమోదుకావడం విశేషం. ఆదివారం జిల్లాలో కురిసిన వర్షపాతం నమోదు 273.2 మి.మి.గా నమోదు అయింది. శనివారం కురిసిన వర్షపాతం 255.6 మి.మి. వర్షపాతం నమోదుకాగ అత్యధిక వర్షపాతం ఆత్మకూరు మండలంలో 24.2 మి.మి., అత్యల్ప వర్షపాతం రుద్రవరం మండలంలో 1.2 మి.మి.గా నమోదు అయింది. జిల్లా సరాసరి వర్షపాతం 8.4 మి.మి.గా నమోదు అయింది. ఆత్మకూరు, 24.2, ప్యాపిలి 21.8 మి.మి., కొత్తపలి ,, 21.02, చాగలమర్రి 20.0 మి.మి., పాములపాడు 18.8 మి.మి. బనగానపల్లె 17.2 మి.మి., వెలుగోడు 15.08 మి.మి., శ్రీశైలం 15.06 మి.మి. ఉయ్యలవాడ 14.04 మి.మి. సంజామల 12.0 మి.మి. జూపాడు బంగ్లా 9.04 మి.మి. గడివేముల 8.6 మి.మి. నమోదుకాగ మిగిలిన మండలాలు అత్యల్ప వర్షపాతం నమోదు అయింది. అవుకులో 1.6 మి.మి. గోస్పాడు 1.4, రుద్రవరం 1.2 మి.మి. నమోదు అయినట్లు నంద్యాల జిల్లా వాతావరణం వివరాలు తెలిపారు.

## 'ఎపి టెట్ పలితాల్లో గొర్విమానుపల్లె విద్యార్థిని ప్రతిభ'


ప్రతిభ కనబరచిన మంజుల

**కొలిమిగుండ్ల, అక్టోబరు 2, ప్రభాతవార్త :** మండలంలోని గొర్విమానుపల్లె గ్రామానికి చెందిన కొండయ్య కుమార్తె మంజుల ఎపి టెట్ పలితాల్లో అత్యంత ప్రతిభ కనబరచి 150మార్కులకు 150 మార్కులు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన టెట్ పలితాల్లో 150మార్కులు సాధించడంతో గ్రామానికి చెందిన పలువురు విద్యార్థినిని అభినందించారు. విద్యలో రాణించాలన్న తపన, పట్టుదలే మంజుల ఇంతటి పలితానికి కారణమని కుటుంబ సభ్యులు పెర్కొన్నారు. ఉపాధ్యాయురాలిగా రాణించి, సమాజానికి సేవలందించాలని పలువురు అభినందించారు.

## విద్యాలక్ష్మిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు



**బేతంచెర్ల, అక్టోబర్2, ప్రభాతవార్త:** బేతంచెర్ల మండల పరిధిలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం నందు శరన్నవరాత్రులలో భాగంగా మహాలక్ష్మి అమ్మవారు విద్యాలక్ష్మి అలంకరణలో ఆదివారం దర్శనమిచ్చారు. అర్చకులు, వేదపండితులు స్వామి అమ్మవార్లకు వేకువజాము నుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం సహస్ర దీపాలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు విద్యాలక్ష్మి అలంకరణలో దర్శనమివ్వడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈవో పాండురంగారెడ్డి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించారు.

## గాంధీజీకి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డ



**బనగానపల్లెరూరల్, అక్టోబర్2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మ గాంధీ 153వ జయంతిని పురస్కరించుకుని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం నందు మహాత్మ గాంధీ విగ్రహానికి ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు ఆర్యవైశ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఎంపిడివో కార్యాలయం వద్దకు వెళ్లి మహాత్మ గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి బీసీ జనార్ధన్‌రెడ్డి గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. గ్రామ సచివాలయం, వలంటీర్లను గ్రామ పంచాయతీలో విలీనం చేసి సర్పంచ్ ఆధ్వర్యంలోనే పనిచేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య, న్యాయవాది నాగేంద్రారెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటిపల్లె మౌలీశ్వరరెడ్డి, రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్, గోపాల్‌రెడ్డి, హసన్, మిట్టపల్లె సర్పంచ్ తులసీశ్వరరెడ్డి, జయన్న, మద్దిలేటిరెడ్డి పాల్గొన్నారు.

## వాసవిమాతను దర్శించుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్2, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం కొండపేటలోని అమ్మవారిశాలకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు దేవినవరాత్రులలో భాగంగా బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఈ నవరాత్రులలో ఏడవ రోజు వాసవిమాత శ్రీ సరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనంతరం ఆయనకు ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు శాలువ, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్ వల్లే సాధ్యం - ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి


గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి

**అవుకు, అక్టోబర్2, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అందరు మురిసిపోతున్న వేళ మహాత్మ గాంధీజీ మన దేశాన్ని మనమే పాలించుకోబోతున్నామని కాని గ్రామ స్వరాజ్యం సాధించనప్పుడే దేశానికి అసలైన స్వాతంత్ర్యం వస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి గుర్తు చేశారు. గాంధీజీ సంకల్పానికి, ఆలోచనలకు అనుగుణంగా గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాధనకై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను అమలులోకి తీసుకువచ్చారని తెలియజేశారు. అవుకు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన రెండు సచివాలయాలను ఆదివారం ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి చేతల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన అనేది ప్రజలందరికి చేరువ కావాలన్న ఉద్దేశ్యంతో గ్రామ, వార్డు సచివాలయాలు ప్రారంభమయ్యాయని తెలియజేశారు. ఒకప్పుడు ఏదైనా ప్రభుత్వ సేవ కావాలంటే మండల మరియు జిల్లా కేంద్రాలకు పరిగెత్తె ప్రజలు ఇప్పుడు తమ ఊరిలోనే అనేక సేవలు పొందుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. దీని వల్ల ప్రజల సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు సరైన అర్హత ఉంటే చాలు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో సచివాలయాలు మరియు వలంటీర్ల వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుందని తెలియజేశారు. అదే విధంగా మండల పరిషత్ ఆవరణంలో అన్ని కార్యాలయాలు ఒకే ప్రదేశంలో ఉండడం వల్ల ప్రజలకు సేవలు అందించడం సులవవుతుందని తెలియజేశారు. అదే విధంగా ఈ కార్యాలయాల చుట్టు త్వరలోనే కాంపౌండ్ వాల్‌ను నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న వేలాది మంది గ్రామ, వార్డు సచివాలయాలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యన ఒక వంతెన లాగా మారాయని ప్రభుత్వ పథకాల అమలులో సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ కీలకంగా మారాయని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం ప్రకారం ఆయన ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి, అవుకు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, సర్పంచ్ గుర్రమ్మ, ఎంపిడివో ఆజామ్‌ఖాన్, ఎంఈవో శ్రీధర్‌రావు, ఏవో ప్రసాదరావు, ఈవో అశ్విన్ కుమార్, ఎన్‌ఆర్‌జీఎస్ అనిఫా, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మహాత్ముల మార్గంలో అందరు నడవాలి - ఎమ్మెల్యే కాటసాని


గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, అక్టోబర్2, ప్రభాతవార్త:** మహాత్ములను ఆదర్శంగా తీసుకుని వారి బాటలో అందరు నడవాలని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఉద్బోదించారు. ఆదివారం మహాత్మ గాంధీ మరియు లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి తమ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఘనంగా నిర్వహించారు. ఇరువురి మహానీయుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అహింస మార్గంలో మనదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మొదటి వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న మహానాయకుడు మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఘనతను కూడా గుర్తు చేసుకున్నారు. ఆనాడు వారు చేసిన త్యాగాలతోనే నేడు మనం ప్రజాస్వామ్య ఫలాలను అనుభవిస్తున్నామని ప్రజాస్వామ్య దేశంగా ప్రజలకు పాలన అందించగలుగుతున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, కొత్తపేట సర్పంచ్ రమణ, బండి బ్రహ్మానందరెడ్డి, కొత్తపేట బాబు, సుబ్బారెడ్డి, చాంద్‌బాషా, రామసుబ్బారెడ్డి, గులాంనబీపే వెంకటసుబ్బారెడ్డి, నరసయ్య, చిన్నవెంకటసుబ్బారెడ్డి, బివి సుబ్బారెడ్డి, టంగుటూరు హనుమంతరెడ్డి, వంగల సురేష్ కుమార్‌రెడ్డి, లింగాల పెద్దశివారెడ్డి, పొందుగల అశోక్‌కుమార్‌రెడ్డి, కైప ప్రతాప్‌రెడ్డి, కైప తిరుపాలు, మిట్టపల్లె రామకృష్ణారెడ్డి, కాపులపల్లె వెంకటేశ్వర్లు, నందివర్గం నారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, రామతీర్థం సురేష్, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, గోవిందిన్నె వెంకటయ్య, కోడూరు రామచంద్రారెడ్డి, పసుపల జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ


మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి వాసవిమాత చిత్రపటాన్ని అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

**బనగానపల్లెరూరల్, అక్టోబర్2, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం కొండపేటలోని అమ్మవారిశాలకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు దేవినవరాత్రులలో భాగంగా బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఈ నవరాత్రులలో ఆరవ రోజు వాసవిమాత శ్రీ మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆర్యవైశ్య ప్రముఖులు బీసీ జనార్ధన్‌రెడ్డికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనంతరం ఆయనకు ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు శాలువ, పూలమాలతో సత్కరించి అమ్మవారి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిఏటా దేవి నవరాత్రి ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇంత ఘనంగా నిర్వహించడం విశేషమన్నారు. ఈ ఉత్సవానికి తనను ఆహ్వానించినందుకు ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, టీడీపీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆర్యవైశ్యులకు ఇంటిస్థలాలు కావాలని అడగడంతో స్థలాలు ఇచ్చి అర్హులకు పింఛన్లు కూడా ఇప్పించిన ఘనత బీసీ జనార్ధన్‌రెడ్డికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి పాల్గొనాల్సి ఉండగా ఆమె రాలేకపోవడంతో ఆమె తరుపున ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులకు ప్రత్యేక దసరా శుభాకాంక్షలు తెలియజేశారని శీనయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సేవే పరమావధిగా లయన్స్‌క్లబ్ అశయం

- వైభవంగా లయన్స్‌క్లబ్ స్వర్ణోత్సవ పురస్కారాలు
- 42 మంది వివిధసేవలతో అత్యధిక పురస్కార అవార్డులు అందుకున్నారు


లయన్స్‌క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలు ప్రారంభిస్తున్న అతిథులు

**నంద్యాల, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** సేవ చేయాలనే తపన ఉండాలే కానీ అందుకు ఏది అడ్డురాదని లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో సేవే పరమావధిగా పనిచేస్తు అందరి మన్ననలు పొందుతూ స్వర్ణోత్స వేడుకలు నంద్యాల పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఆదివారం పిజి కళాశాల అవరణలో గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి సందర్భంగా స్వర్ణోత్స పురస్కారాల వేడుక కన్నులపండువగా జరిగింది. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చంద్రమౌలి అధ్యక్షతన సీనియర్ సభ్యులు డా.స హదేవుడు, డా.రవికృష్ణ, ప్రాంతీయ చైర్మన్ కశెట్టి చంద్రశేఖర్, శ్రీకాంత్‌ల నిర్వహణలో ఈకార్యక్రమం జరిగింది. క్లబ్ జిల్లా గవర్నర్ రామచంద్ర ప్రకాష్, అంతర్జాతీయ లయన్స్ సంస్థ డైరెక్టర్ ఎండార్సి పర్వతనేని సుభాష్‌బాబు, రామ కృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి, గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి, వైస్ డిస్ట్రిక్టు గవర్నర్-2 మాఘం గౌతమ్, మాజీ లయన్స్ గవర్నర్లు నాగేశ్వర్‌రావు, డా.బాలమద్దయ్య, డా.విజయ్‌కుమార్‌శెట్టి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వివిధ రంగాలను చెందిన నిష్టాతులకు నంద్యాల అభివృద్ధికి విశేషకృషిచేసిన ప్రముఖులకు నంద్యాల కీర్తిప్రతిష్టలను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లిన 42 మందికి లయన్స్‌క్లబ్ స్వర్ణోత్సవ పురస్కారాల ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. జ్యోతిప్రజ్వలన చేసి గాంధీ, శాస్త్రీ, లయన్స్ అంతర్జాతీయ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా డా.సహదేవుడు, డా.రవికృష్ణలు మాట్లాడుతూ నంద్యాల లయన్స్‌క్లబ్ 52 సంవత్సరాల సేవా చరిత్రను వివరించారు. 5 దశాబ్దాలకు పైగా నంద్యాలకు విశిష్టంగా సేవలు అందించిందని కొనియాడారు. 52 సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక సభ్యులుగా ఉన్న ఆత్మకూరు సుదర్శనం శెట్టి, ఎం అంజనేయులు గుప్తా, వ్యవసాయ శాస్త్రవేత్త డా.ఖాదరబాదర రవీంద్రనాథ్, విద్యావేత్తలు డా.రామకృష్ణారెడ్డి, దస్తగిరిరెడ్డి, ఎఎంవి అప్పారావు, లారెన్స్, అచార్య చంద్రశేఖర్, ఎంసి కొండయ్య, విశ్రాంత స్పెషల్ కలెక్టర్ సుబ్బారెడ్డి, వైద్యసామాజిక సాహిత్యరంగం నుంచి డా.సహదేవుడు, డా.మధుసూధన్‌రావు, డా.ఉదయ్‌శంకర్, డా.బచ్చు సత్యనారాయణ, డా.రవికృష్ణ, శ్రమదానం బ్రిడ్జి భగత్‌సింగ్ గ్రంధాలయ రూపకర్త న్యాయవాది బుక్కాపురం శంకరయ్య, ప్యాక్టరీస్ పర్యవేక్షణ అధికారి సామాజిక సేవకులు శివకుమార్‌రెడ్డి, సుంకర రాజశేఖర్ ప్రసాద్, కాశీబట్ల శివప్రసాద్, లగిశెట్టి విజయ్‌కుమార్‌శెట్టి, సావిత్రి స్వామిరెడ్డి, ప్రముఖ చిత్రకారుడు కోటేష్, శిల్పి కుమ్మరి మద్దిలేటి, రాంప్రసాద్, గాయకుడు ప్రభాకర్, నరసింహులు, పాఠశాలలకు, కళాశాలలకు స్థలదాతలు ఇచ్చిన ఎలికూరి సుగుణకుమార్, కశెట్టి కృష్ణమూర్తి గోళ్ల సుదర్శనం, భవనాశి సరస్వతమ్మ, గోశాల నిర్వాహకులు బసవరాజు, అబ్రహాం లింకన్, చాణిక్యరాజు, దివ్యాంగుల సంక్షేమ నాయకులు రమణయ్యలకు శాలువ, దండ, తలపాగ, జ్ఞాపిక ప్రశంస పత్రం అందజేసి అతిథులను ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, శ్రీకాంత్, రవిప్రకాష్, భవనాశి మహేష్, కశెట్టి చంద్రశేఖర్, కశెట్టి వేణుమాదవ్, మహేశ్వర్‌రెడ్డి, పోసిన సుబ్బారావు, ఉమ్మడి రామకృష్ణుడు, తోట శ్రీనివాస్, రవీంద్రనాథ్, మనోహార్‌రెడ్డి, పవన్, కిశోర్, మామిళ్ల నాగరాజు, సుంకయ్య, రాజ్‌పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్


గడప గడప కార్యక్రమంలో పథకాల గురించి వివరిస్తున్న

**కర్నూలు మున్సిపాలిటి, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని స్థానిక 50వ వార్డు కొత్తపేట నందు 127వ సచివాలయ పరిధిలో ఆదివారం కర్నూలు శాసన సభ్యులు హాఫీజ్‌ఖాన్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ప్రజల సమస్యలను పరిష్కరించడానికి వైసీపీ ప్రభుత్వం గడప గడప కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. గడప గడప కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తు లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి పొందిన లబ్దిని తెలుపుతూ సంక్షేమ పథకాలు ఎన్నిరూపాల్లో ప్రభుత్వం ప్రజలకు బాసగా నిలుస్తుందో ప్రజలందరికి వివరించారు. అనంతరం విధుల్లో ఉన్న సమస్యలు గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలు అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పరిష్కారం ఈరోజే చేసిన మొట్టమొదటి సభ్యులు మీరేనని ఇప్పుడు మళ్లి ఎన్నికలు జరిగితే 175 స్థానాలు వైసీపీ పార్టీవేనని ప్రజలు తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని మునుపటి ప్రభుత్వాలు చేయని విదంగా ఇంటివద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని ప్రజలు సంతోషంగా ఉన్నారని శాసన సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో 50 వార్డు పార్టీ నాయకులు ఎస్టీ షెక్షా, ఉమ్మర్ ఫరూక్, ఉస్మాన్‌బాష, జావిద్ అహమ్మద్, చోటాబాయ్, రోషన్, అబ్దుల్ రహిమాన్, మసిల్, కేధార్‌నాధ్, అఖిల్, కృష్ణకాంత్‌శర్మ, మూర్తి, ఫయాజ్, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్, సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కాళరాత్రి అలంకారంలో శ్రీ చౌడేశ్వరిమాత


కాళరాత్రి అలంకరంలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ చౌడేశ్వరిమాత

**బనగానపల్లె, అక్టోబర్2, ప్రభాతవార్త:** మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఆదివారం శ్రీ కాళరాత్రి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చింది. అమ్మవారి ఉత్సవమూర్తికి కాళరాత్రి అలంకరం చేసి సహస్ర దీపాలంకరణ మండపంలో భక్తుల దర్శనం కోసం నిలిపారు. ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్, ఆలయ చైర్మన్ పి.ఆర్.వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో అర్చకులు శాస్రోక్తంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు భక్తులు విశేషంగా జరిపించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలమాలతో అమ్మవారి మూలవిరాట్ మరియు ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించారు. వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు సైతం అధిక సంఖ్యలో శ్రీ చౌడేశ్వరిమాతను దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు సోమవారం శ్రీ చౌడేశ్వరిమాత శ్రీ మహాగౌరి అలంకరంలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. అలాగే దుర్గాష్టమిని పురస్కరించుకుని సోమవారం ఆలయం వద్ద చండీహోమం, ఇతర ప్రత్యేక పారాయణ కార్యక్రమాలు భక్తుల సహకారంతో నిర్వహించనున్నట్లు ఈవో రామానుజన్ తెలియజేశారు.

## అమ్మవారి కటాక్షం అందరిక కలుగాలి : యంయల్ఎ


కన్యకాపరమేశ్వరీ అలయంలో పూజలు చేస్తున్న కాటసాని

**కోవెలకుంట్ల, అక్టోబరు 2, ప్రభాతవార్త :** అమ్మవారి కటాక్షం ప్రజలందరికి కలుగాలని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కోవెలకుంట్ల పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ అలయం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో యంయల్ఎ కాటసాని రామిరెడ్డి పాల్గొని పూజలు చేశారు. అయన అలయంలోకి ప్రవేశింపగనే అర్యవైశ్యులు కాటసానికి పూర్ణకుంబాబిషేకముతో స్వాగతము పలికారు,. అనంతరము అయన పూజలో పాల్గొన్ని భక్తి శ్రద్దలతో కన్యకాపరమేశ్వరీ మాతకు పూజలు చేశారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతు అమ్మవారి అనుగ్రహము నియోజక వర్గ ప్రజలందరికి కలుగాలని చెప్పారు. ఈకార్యక్రములో రిటైండ్ ప్రిన్సుపాల్ బైనానిజనార్దనశెట్టి, కాల్వ నాగేశ్వరరావు, కాల్వ శివినాగయ్య, తాళ్లెపల్లె జగదీశ్‌కృష్ణ, నాగరాఉ, భూమాకర్ణయ్య, బివినాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో కర్నూలు జిల్లా క్రీడాకారుల ప్రతిభ


తైకా ్వండో పోటీల్లో పథకాలు సాధించిన క్రీడాకారులు

**కర్నూలు న్యూసిటి, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 2 వరకు నెల్లూరులోని సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన 4వ ఏపీ కప్ రాష్ట్రస్థాయి తైకా ్వండో పోటీల్లో రాష్ట్రం నుంచి 1500 మంది క్రీడాకారులు పాల్గొనగా జిల్లా నుంచి 56 మంది పాల్గొని 18 పథకాలను సబ్ జూనియర్ క్యాడట్ జూనియర్, సీనియర్ బాలబాలికలు సాధించారని జిల్లా తైక్వాండో కార్యదర్శి శోభన్‌బాబు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుల వివరాలు ఎం యసస్విని బంగారు పథకం, ఎస్ అక్షయ వెండి పథకం, ఎస్ ప్రణయ వెండి పథకం, జ్యోతి వెండి పథకం, నిత్య వెండి పథకం, ఎస్ దర్శిల్ వెండి, కెవిఎస్ అఖిలేష్‌రెడ్డి వెండి, మేఘన వెండి, రాజకుమారి వెండి, కె దక్ష కాంస్యం, ఫియోనా సంజీవ్ కాంస్యం, సాయి నితీష కాంస్యం, ఎ పూజిత కాంస్యం, పవన్ కాంస్యం టి ఎం గాయత్రి కాంస్యం జి విక్రమ్ కాంస్యం సుహన్ హరిరెడ్డి కాంస్యం, నేరుడ్జల్లా హరిష్ కాంస్యం పథకాలు సాధించారు.

## జైల్లో ఆర్వోమినరల్ వాటర్ ప్లాంట్ విరాళం


నివాళ్లు అర్పిస్తున్న డిఎస్పీ, జైల్ సూపరింటెండెంట్

**నంద్యాల, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** అక్టోబర్ 2 గాంధీజయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి అధ్వర్యంలో నంద్యాల సబ్‌జైల్లో మినరల్‌వాటర్ ఆర్వోప్లాంట్, వీల్‌చైర్, పండ్లు పంపిణి చేసి మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల డిఎస్పీ మహేశ ్వర్‌రెడ్డి, సబ్ జైల్ సూపరింటెండెంట్ గురుప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఆరో ్వ మినరల్ ప్లాంట్‌లను సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రెడ్‌క్రాస్ సభ్యులు పాషావలి సహకారంతో వీల్‌చైర్ సెవెన్‌హిల్స్ హాస్పటల్ ఎండి, సొసైటి వైస్ చైర్మన్ మారుతికుమార్ సహకారంతో అందజేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పర్ల దస్తగిరి సెక్రటరీ మమతారెడ్డి, కోశాధికారి నాగేశ్వర్‌రావు, కమిటీ సభ్యులు ఉస్మాన్‌బాష, యాకుబ్, మద్దిలేటి, మండల చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, నూర్‌బాష, న్యాయవాదులు శ్రీనివాసులు వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ డిఎఫ్ఓ రాజునాయక్‌లు పాల్గొన్నారు. ఈసందర ్బంగా వక్తలు మాట్లాడుతూ ఖైదీలు తాము చేసిన నేరాలపట్ల పరివర్తన చెంది మంచి మనుష్యులుగా జీవించాలని కోరారు. మహాత్మగాంధీ అశయాలైన అహింస, శాంతి, సత్యం అనే సిద్దాంతాలను పాటించాలని కోరారు. అవరణలో అతిధులచేత మొక్కలు నాటించడం జరిగింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ ్యలు పాల్గొన్నారు.

## శాంతియుత జీవనం మన మార్గం - మేయర్ బి వై రామయ్య


గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసిన దృశ్యం

**కర్నూలు మున్సిపాలిటి, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** మహాత్మగాంధీ జయంతి సందర ్బంగా నగర మేయర్ బి వై రామయ్య ఆదివారం గాందీచిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ అహింసా, సత్యం, సత్యాగ్రహామే శాంతియుత మార్గాలతో స్వాతంత్ర్యం సాధించిన గొప్ప వ్యక్తి గాందీజీ అన్నారు. అలాంటి గాంధీజి కలలు కన్న సచివాలయం, వాలంటరీ వ్యవస ్థలు వంటి ఎన్నో కార్యక్రమాలు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారం చేస్తున్నారని మేయర్ బి వై రామయ్య కొనియాడారు.

## 'జాతి పిత అడుగు జాడల్లో నడవాలి - జడ్పీచైర్మేన్'



**పెట్నికోట(కొలిమిగుండ్ల), అక్టోబరు 2, ప్రభాతవార్త :** అహింసావాదంతోనే తెల్లదొరలను తరిమి కొట్టి దేశానికి స్వాతంత్ర్యం అందించిన గొప్ప మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. ఆదివారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పెట్నికోట గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ పుల్లన్న, కొండారెడ్డి, కొట్టం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.